


# 'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- ఈ ఏడాది కూడా విద్యార్థులకు తప్పని తిప్పలు
- ప్రైవేటు విద్యార్థులందరికీ జిల్లా కేంద్రంలోనే సెంటర్
- ఇబ్బందులు పడనున్న మారుమూల గ్రామ విద్యార్థులు
- రవాణా సౌకర్యం ప్రధాన సమస్య

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 17: నేటి నుంచి ప్రారంభం కానున్న పది పరీక్షలకు అధికారులు అంతా సిద్ధం చేశారు. అయినా ఈ ఏడాది కూడా అరకొర వసతుల మధ్యే విద్యార్థులు పరీక్షలు రాయాల్సిన పరిస్థితి. దశాబ్దాలు గడుస్తున్నా కూడా పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలు, సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఈ ఏడాది పది పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 6637మందిలో 6425మంది విద్యార్థులు హాజరు కానున్నారు. వీరిలో 212మంది ప్రైవేటు విద్యార్థులున్నారు. జిల్లా వ్యాప్తంగా 37 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రైవేటు విద్యార్థులకు ఈ సారి కూడా కేవలం ఒకే ఒక్కకేంద్రం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు. దీంతో జిల్లావ్యాప్తంగా వారంతా అక్కడికి వెళ్లాల్సిన పరిస్థితి. ఒక్క నిముషం నిబంధన తొలగించినప్పటికీ సరైన రవాణా సదుపాయాలు లేవు.

ఇటు కాగజ్‌నగర్‌లోనూ ఒక్క ప్రైవేటు సెంటర్ లేకపోవడం విద్యార్థులకు కష్టంగా మారింది. మారుమూల ప్రాంతాల నుంచి విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ప్రతీ మండల కేంద్రంలోనూ ఎస్సెస్సీ పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఏర్పాటుచేశారు. చింతలమానేపల్లి, దహెగాం పాఠశాలలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లోనూ సెంటర్‌లు ఏర్పాటు చేయడంతో మిగిలిన విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 36రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు, ఒకే ఒక్క ప్రైవేటు కేంద్రం ఏర్పాటు చేశారు.

### ● అరకొర వసతులే..

ఈ ఏడాది కూడా విద్యార్థులకు అరకొర వసతులే ఉండేలా కనిపిస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. జిల్లాలో ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, గ్రామాలు అధికంగా ఉన్నాయి. దీంతో కేంద్రాలకు వచ్చేందుకు సరైన బస్సు తదితర రవాణా సౌకర్యాలు లేవు. మారుమూల గిరిజన ప్రాంతాలైన బెజ్జూరు, తిర్యాణి లాంటి ప్రాంతాల్లో ప్రైవేటు వాహనాలే దిక్కు. ప్రతీ యేట అక్కడి ఉపాధ్యాయులే ప్రైవేటు వాహనాలు, ఆటోలు సమకూర్చి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు పంపిస్తున్నారు. కొన్నిచోట్ల విద్యార్థులకు కాలి నడక కూడా తప్పేట్లు లేదు. అలాగే మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నా మూత్రశాలలు తగినంత లేకపోవడం ఇబ్బందిగా ఉంటోంది. ప్రభుత్వం ప్రతీ పాఠశాలకు డ్యూయల్ డెస్క్‌లు మంజూరు చేసినా ఇంకా కొన్నిచోట్ల కొరత ఉండడంతో బెంచీలపైనే పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఉంది. అలాగే జిల్లాలోని కాగజ్‌నగర్, ఈస్గాం, బెజ్జూరు, పెంచికలపేట, కౌటాల, చింతలమానేపల్లి తదితర ప్రాంతాల్లో డ్యూయల్ డెస్క్‌లు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని విద్యార్థులు పేర్కొంటున్నారు. వేసవికాలం కావడంతో విద్యార్థులకు ఫ్యాన్లు, లైట్లు సిద్ధం చేసినప్పటికీ విద్యుతు కోత లేకుండా చూడాల్సి ఉంది. అలాగే ఆయాకేంద్రాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలు అమర్చి పర్యవేక్షణ చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్‌ల ఆధ్వర్యంలో ఇన్విజిలేటర్లకు సమావేశం పూర్తి చేశారు. ఆయా కేంద్రాల్లో సరైన వెలుతురు లేక కరెంటు సరఫరా స్తంభించడంతో గత సంవత్సరం ఇబ్బందులు తలెత్తాయి. ఆయా పరీక్ష కేంద్రాలకు 45నిముషాలు ముందుగానే చేరుకొని పరీక్షలు ప్రశాతంగా రాయాలని సూచిస్తున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల పరిధిలో 144సెక్షన్ అమలు చేస్తూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంది. ఈసారి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా అన్ని ఏర్పాటు చేసినట్లు డీఈవో అశోక్ పేర్కొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్‌శాఖ ఫోన్ నంబర్లు

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 17: లోక్‌సభ ఎన్నికలు 2024నిర్వహణ సన్నద్ధతలో భాగంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అక్రమ మద్యం నివారించడం కోసం ఫోన్‌నెంబర్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్‌అండ్‌ఎక్సైజ్ అధికారి జ్యోతికిరణ్ తెలిపారు. జిల్లాప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి కార్యాలయం 9032777259, ఆసిఫాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ 8712658783, కాగజ్‌నగర్ ప్రొహిబిషన్‌అండ్‌ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ 9542513101 ఏర్పాటు చేశామన్నారు. గూగుల్ ప్లేస్టోర్‌లో వెర్బి అనే యాప్ కూడా అందుబాటులో ఉందని దీనిద్వారా ఏదేని మద్యం నకిలిదా, కాదా ఏ మద్యం దుకాణానికి సంబంధించింది వంటివివరాలు తెలుసుకోవచ్చన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

వాంకిడి, మార్చి 17: మండలకేంద్రంలో డైలీక్రికెట్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలస్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం నిర్వహణ కమిటీ సభ్యులు అరుణ్, ఏకే ట్రేడర్స్ యజమాని చాంద్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో 30జట్లు పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు రాకేష్, కిరణ్, నరసింహులు, శేఖర్ పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

ఆసిఫాబాద్, మార్చి 17: లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినందున ప్రతిసోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేశామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ వివరాలను ప్రకటిస్తామన్నారు. ప్రజలు ఈవిషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు మంజూరు చేయాలి

జైనూర్, మార్చి 17: ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు మంజూరు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు ఆత్రం రాజు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ 2023డిసెంబరు నుంచి తమకు వేతనాలు రావడం లేదన్నారు. దీంతో కుటుంబ పోషణకు పడరాని పాట్లు పడుతున్నామని వారు అన్నారు. ప్రభుత్వంస్పందించి వేతనాలు విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఫీల్డ్‌అసిస్టెంట్లు ఉత్తం,జలపత్, ముడెబాబుపాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత

చింతలమానేపల్లి, మార్చి 17: మండల కేంద్రంలోని హేటిగూడకు చెందిన కెడ్మర్ సుధాకర్ గుడుంబా విక్రయిస్తున్నాడన్న ముందస్తు సమాచారంతో ఎస్సై నరేష్ ఆదివారం తనిఖీచేశారు. ఈతనిఖీలో ఆరు లీటర్ల గుడుంబా పట్టుబడగా స్వాధీనం చేసుకుని సుధాకర్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## గుడుంబా రహిత సమాజాన్ని నిర్మిదాం: ఎస్సై

లింగాపూర్, మార్చి 17: గుడుంబారహిత సమాజాన్ని నిర్మిద్దామని లింగాపూర్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని ప్రజలతో గుడంబా తయారీ, అమ్మకం నిసేదించాలని సూచించారు. అక్రమ మద్యం పూర్తిగా నిషేదించాలన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను నడపవద్దని అన్నారు. గుడుంబా రహితం సమాజం కోసం సహకరించాలన్నారు.

## సరిహద్దుల్లో చెక్ పోస్టుల ఏర్పాటు


చింతలమానేపల్లి సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు

చింతలమానేపల్లి, మార్చి 17: మండలంలోని గూడెం గ్రామ సమీపంలోగల రాష్ట్ర సరిహద్దులో చెక్‌పోస్టును ఏర్పాటు చేశామని ఎస్సై నరేష్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకోడ్ నేపథ్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహి స్తామన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనలు ప్రతిఒక్కరు తప్పకుండా పాటించాలని సూచించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

**కల్వాడ వద్ద చెక్ పోస్టు..**

దహెగాం: మండలంలోని కల్వాడ గ్రామంలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టును ప్రారంభించినట్లు ఎస్సై రాజు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనాల తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. రశీదులు లేకుండా రూ.50వేల కంటే అధికనగదు తరలిస్తే సీజ్ చేస్తామన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

బెజ్జూరు/చింతలమానేపల్లి/కౌటాల/దహెగాం/కెరమెరి, మార్చి 17: రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచి నిర్వహించే పదోతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంఈవోలు రమేష్ బాబు, సోమయ్య, భిక్షపతి, సుధాకర్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30నుంచిమధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీఎస్‌లు, డీవోలతోపాటు ఇన్విజిలేటర్లు, సిట్టింగ్‌స్క్వాడ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను తీసుకు వెళ్లరాదని, మాస్ కాపీయింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## పటిష్ట బందో బస్తు: ఎస్పీ సరేష్‌కుమార్

ఆసిఫాబాద్, మార్చి 17: నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సురేష్‌కుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు రాయడానికి హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు గట్టి బందోబస్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# భళే.. వాటర్ యాపిల్

● జిల్లాలో వాటర్ యాపిల్ సాగు ● లాభాలు గడిస్తున్న రైతు బాలాజీ

కెరమెరి, మార్చి 17: మండలంలోని ధనోర గ్రామానికి చెందిన రైతు బాలాజీ మరోమారు తనకంటూ ప్రత్యేక చాటుకుంటున్నాడు. గతంలో యాపిల్ సాగు చేసి రాష్ట్ర ఉత్తమరైతుగా ఎంపికై అప్పటి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకొని ప్రత్యేకగుర్తింపు తెచ్చుకు న్నారు. ఈ సారి కొత్తగా వాటర్ యాపిల్ మొక్కలను జిల్లా ప్రజలకు పరిచయం చేసి లాభాలు గడిస్తున్నారు.

**వాటర్ యాపిల్ సాగు..**

రైతు బాలాజీ కేరళ నుంచి 2015లో నాలుగు వాటర్ యాపిల్ మొక్కలను(ఒక్కో మొక్క రూ.120)కి కొనుగోలు చేసి నాటాడు. ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకుండా ఎప్పటికప్పుడు నీటిని అందించగా మొక్కలు ఏపుగాపెరిగాయి. 2022లో పండ్లు, కాయలుపడ్డాయి. యేటా ఫిబ్రవరి, ఏప్రిల్‌లో దిగుబడి వస్తుందని, ఒక్కోమొక్క సుమారు క్వింటాలు దాకా పండ్లు కాస్తాయని చెబుతున్నాడు. ఈ ఏడాది ప్రస్తుతం కోతదశలో ఉన్నాయని ఇప్పటి వరకు 50కిలోలల వరకు కిలోరూ.60 చొప్పున విక్రయించినట్లు తెలిపాడు. ఎలాంటి శ్రమ, పెట్టుబడి లేకుండా మంచి ఆదాయం పొందవచ్చని రైతు పేర్కొంటున్నాడు.


చెట్టుపై → వాటర్ యాపిల్ పండ్లు


ధనోరాలో సాగు చేస్తున్న వాటర్ యాపిల్

### పెట్టుబడి లేకుండా ఆదాయం..



-కేంద్రె బాలాజీ,రైతు

ధనోరాలో యాపిల్ సాగు చేసి రాష్ట్ర స్థాయిలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాను. మళ్లీ ఏదైనా కొత్తరకం పంట సాగు చేయాలనుకున్నా. కేరళ రాష్టంలో సాగు చేస్తున్న వాటర్ యాపిల్ గురించి తెలుసుకుని 2015లో నాలుగు మొక్కలు తెచ్చి నాటాను. ఈ ప్రాంతంలో ఉన్న వాతావరణ పరిస్థి తుల్లో పెరుగుతాయో లేదో అనుకున్నా. ఎలాంటి క్రిమిసంహారక మందులు లేకుండా నిత్యం నీటిని అందించడంతో ఏపుగా పెరిగాయి. గతేడాది నుంచి కాత వస్తోంది. ఇప్పటికే రెండుసార్లు దిగుబడి వచ్చింది. ఈ ఏడాది ఇది మూడోసారి. మంచి లాభాలు వస్తున్నాయి. మరిన్ని మొక్కలు తెప్పించి సాగు చేయాలనుకుంటున్నా.




## కార్మిక సమస్యల పరిష్కారంలో ముందంజ


సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

శ్రీరాంపూర్, మార్చి 17: కార్మిక సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉన్నామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య అన్నారు. ఆదివారం ఆయన నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణిలో యువతకు ఉపాధి లభించాలంటే కొత్తగనులు రావాలని, బొగ్గు గనుల వేలంలో సంస్థ పాల్గొనాలని కోరారు. ఖాళీగా ఉన్న క్లర్కులు, ఈపీ ఆపరేటర్స్, తదితర ఇంటర్నల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ పోస్టులను 60శాతం(ఎక్స్‌టర్నల్), 40 శాతం(ఇంటర్నల్)గా కాకుండా, 40శాతం (ఎక్స్‌టర్నల్), 60శాతం(ఇంటర్నల్)గా ఇవ్వాలన్నారు. డిపెండెంట్ల ఉద్యోగ వయస్సును 35నుంచి 40ఏళ్లకు పెంచేలా కృషి చేస్తామన్నారు. దీనివల్ల 600 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. మారు పేర్ల మార్పిడి గురించి సీఎండీని కలిశామని, త్వరలో పేర్లమార్పిడి జరుగుతుందన్నారు. మైనింగ్ స్టాఫ్‌కు సేమ్ జాబ్ ఇవ్వాలని, ఇంటి రుణాల మంజూరుతోపాటు వడ్డీ చెల్లించేలా చూస్తామన్నారు. సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టుల్లో అన్ని కేటగిరీలకు అవకాశం కల్పించాలని మేనేజ్‌మెంట్‌ను కోరామన్నారు. కొంతమంది మేనేజర్లు పాత గుర్తింపు యూనియన్ వారికి సహకరిస్తున్నారని, వారి విధానం మార్చు కోవాలని సూచించారు. సమావేశంలో యూనియన్ డిప్యూటీ కార్యదర్శి కె వీరభ ద్రయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, నాయకులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్‌గా జనక్‌ప్రసాద్


జనక్‌ప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

శ్రీరాంపూర్/ మందమర్రి టౌన్, మార్చి 17: రాష్ట్ర కనీసవేతనాల సలహామండలి ఛైర్మన్‌గా జనక్ ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం ఆయన జాతీయ వేజ్ బోర్డు (జేబీసీసీఐ) శాశ్వతసభ్యుడిగా, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్‌సిఎంఎల్‌యూ) సెక్రెటరీ జనరల్‌గా, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శిగా, కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీఅధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ఎంఏ (ఎకనామిక్స్) చదివిన ఆయన 1978లో సాధారణ క్లర్కుగా సింగరేణిలో జాయిన్ అయ్యారు. అనంతర కాలంలో యూనియన్ నాయకుడిగా ఎదిగి సింగరేణి కార్మికవర్గంతో మమేకమ య్యారు. పలు మార్లు రామగుండం ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనసేవలను గుర్తించి కనీసవేతనాల సలహామండలి ఛైర్మన్‌గా నియమించడంపై ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ శ్రేణులు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కనీసవేతనాల సలహా మండలి ఛైర్మన్‌గా ఎంపికైన జనక్‌ప్రసాద్‌ను ఐఎన్‌టీయూసీ నాయకులు ఆదివారం శ్రీరాంపూర్‌లో ఘనంగా సన్మానించారు. మందమర్రి ఐఎన్టీయూసీ కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. జనక్ ప్రసాద్‌ను కలిసి పూలమాల వేసి సత్కరించారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, నాయకులు సమ్మయ్య, సీహెచ్ భీంరావు, కలవేన శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడు కర్రె రాజు మృతికి బాధ్యులెవరు?

● ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్

మందమర్రి టౌన్, మార్చి 17: మందమర్రి ఏరియాస్టోర్స్‌లో డబ్ల్యూస్టాప్స్ ఇనుప రేకులు మీద పడి కర్రె రాజు మృతిచెందాడని, దీనికి కారకులెవరో యాజమాన్యం తెలపాలని ఐఎన్టీయూసీ జిల్లాఅధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గనుల, డిపార్టుమెంట్లలో ఆయా వృత్తులకు సంబంధించిన పోస్టులను భర్తీ చేయకుండా యాక్టింగ్ చేయిస్తున్నారని తెలిపారు. ఏరియాలోనిగనుల, డిపార్టుమెంట్లకు పరికరాలు సరఫరా చేసే మెయిన్ స్టోర్స్‌లోనే గొలుసులు లేకపోతే ఎలా అని మండిపడ్డారు. పనిచేసే సమయంలో సూపర్వైజర్ ఉండాలన్నారు. స్టోర్‌లో సూపర్‌వైజర్ ఉన్నాడా లేడా అనిఆయన ప్రశ్నించారు. మృతిచెందిన రాజు కుటుంబానికి యూనియన్ సహకరిస్తుందని, కంపెనీనుంచి రావాల్సిన బెనిఫిట్స్ అందేలా చూస్తామన్నారు. యాజమాన్యం రాజు భార్యకు సూట బుల్ జాబ్‌ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## మండలంలో వేడెక్కిన రాజకీయం

జైనూర్, మార్చి 17: ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో రాజకీయవర్గాల్లో హల్‌చల్ మొదలైంది. జైనూరు ఏజెన్సీలో రాజకీయం క్రమంగా వేడెక్కుతోంది. అయితే బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఇదివరకే అధిష్ఠానం మాజీమంత్రి గోడాం నగేష్ పేరు ఖరారు చేయగా బీఆర్‌ఎస్ తరఫున మాజీఎమ్మెల్యే ఆత్రం సక్కు పేరు ప్రకటించింది. ఇక కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థి పేరు ప్రకటించాల్సి ఉంది. ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు గ్రామాలకు బయలుదేరారు. మాజీమంత్రి గోడాం నగేష్‌కు జైనూరు మండలంలో బీఆర్‌ఎస్ కేడర్ బలంగా ఉంది. ఆయన అనూహ్యంగా పార్టీ మారి బీజేపీలోకి వెళ్లడంతో ఆయనుకున్న కేడర్ కాంగ్రెస్ వైపు మొగుచూపే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ మాజీమంత్రి నగేష్ కేడర్ కాంగ్రెస్‌కు మద్ద తు పలికినట్లయితే రానున్నరోజుల్లో ఇటు బీజేపీ, అటు బీఆర్ ఎస్‌కు గట్టి దెబ్బతగిలే అవకాశాలు లేకపోలేదని వారు చెబుతున్నారు. ఇకపోతే ఏజెన్సీ గ్రామాల్లో ఎక్కడచూసినా పార్లమెంట్ ఎన్నికల ముచ్చట్లే వినిపిస్తున్నాయి. ఈపార్టీకీ ఓటేస్తె బాగుంటుందోనని వారు చర్చించు కుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థి పేరు ప్రకటిస్తే కార్యకర్తలు, నాయకుల్లో చర్చలకు తెరపడుతుందని ఏజెన్సీ వాసులు పేర్కొంటున్నారు.












## ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల




**సుదర్శన్** 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం | శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ | శివశక్తి ఎ/సి - కాప్రా
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | BR హైటెక్ - మాదాపూర్
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ | పృథ్వి 70 ఎ/సి - కాటేదాన్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
భుజంగ/రంగ 70 - జీడిమెట్ల | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్


### విద్యుదాఘాతంతో మహిళ మృతి

బెజ్జూరు, మార్చి 17: బెజ్జూరు మండలం చిన్నసి ద్దాపూర్ గ్రామానికి చెందిన టాకిరె లక్ష్మి(55) అనే మహిళ ఆదివారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు గ్రామ సమీపంలోని తోటలో కూరగాయలు తెంపుతున్న క్రమంలో మూర్ఛ రావడంతో అడవి పందుల పంట రక్షణ కోసం ఏర్పాటు చేసిన సోలార్ విదుత్ తీగల కంచెపై పడడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లింది. భర్త సదాశివ్ గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. చికిత్స నిమిత్తం సిర్పూర్(టి) సామాజిక ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. మృతురాలి సోదరుడు శంకర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.


సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి


# రోడ్డు ప్రమాదంలో కూలీల దుర్మరణం

**- అగి ఉన్న లారీ ఢీకొని ముగ్గురి మృతి**

కోరుట్ల రూరల్, మార్చి 17: కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆదివారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతి చెందారు. కోరుట్ల మండలం వెంటాపూర్ గ్రామ శివారులోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు పట్టణానికి చెందిన బడికెల వేణుగోపాల్ (30) మల్యాల మండల ముత్యంపేట గ్రామానికి తన తండ్రితో 25 సంవత్సర క్రితం వచ్చి నివాసం ఉంటున్నాడు. వేణుగోపాల వృతిరిత్యా మేస్త్రీ పని చేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో కొండగట్టు ప్రాంతంలో ఓ వ్యాపారి మెట్‌పల్లి పట్టణంలో తన కూతురు ఇల్లు నిర్మాణం పనులను వేణుగోపాల్‌కు అప్పగించాడు. నిర్మాణ పనులలో భాగంగా వేణుగోపాల్ ఆదివారం ఉదయం కొండగట్టు ప్రాంతానికి చెందిన పసులేటి శ్రీకాంత్ (23), కొమరం వెంకటేష్ (40) అనే కూలీలతో మెట్‌పల్లి పట్టణంలో ఇంటి పనులు చేసేందుకు ఒకే ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. ఈ క్రమంలో మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై అగి ఉన్న లారీని ఢీకొట్టారు. ఈ సంఘటనలో పసులేటి శ్రీకాంత్, కొమరం వెంకటేష్ సంఘటన స్థలంలోనే మృతి చెందగా బడికెల వేణుగోపాల్ తీవ్ర గాయాలతో పడిపోయి ఉన్నాడు. గమనించి స్థానికులు విషయాన్ని కోరుట్ల పోలీసులతో పాటు 108 సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలంకు చేరుకున్న సిబ్బంది వెణుగోపాల్‌ను చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. కోరుట్ల, మెడిపల్లి ఎస్‌ఐలు కిరణ్ కుమార్, శ్యాంప్రసాద్‌లు చేరుకుని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. మృత దేహాలను కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. పసులేటి శ్రీకాంత్‌కు ఇటీవల వివాహం జరుగగా భార్య శిరిషా గర్భవతిగా ఉంది. వేణుగోపాల్‌కు భార్య జ్యోతితో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. వెంకటేష్‌కు భార్య సాయమ్మతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రమాదానికి గుర్తైయని వాహనాన్ని పోలీసులు రాజస్థాన్‌కు చెందిన వాహనంగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కిరణ్ కుమార్ తెలిపారు. సంఘటన స్థలంను కోరుట్లు సీఐ సురుష్ బాబు పరిశీలించారు.

**● ముత్యంపేటలో విషాదం..**

మల్యాల, మార్చి 17: కోరుట్ల మండలం వెంకటాపూర్ వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్యంపేట, కొండగట్టుకు చెందిన ముగ్గురు దుర్మరణం చెందడం స్థానికంగా విషాదం నింపింది. ఓంగోలు ప్రాంతానికి చెందిన వేణు ఇళ్ల నిర్మాణ పనులకు గాను కొన్నేళ్ల క్రితం ముత్యంపేటకు వచ్చాడు. ఇళ్ల నిర్మాణాలు చేస్తున్న అతను మెట్‌పల్లిలో జరిగే పనుల కోసం కొండగట్టుకు చెందిన శ్రీకాంత్, వెంకటేష్‌లను తీసుకెళుతుండగా జరిగిన ఈ ఘటనలో ముగ్గురూ మృతి చెందగా వేణు మృతదేహాన్ని తమ స్వగ్రామం ఒంగోలుకు తరలించారు. వేణుకు భార్య, 5 ఏళ్లలోపు ఇద్దరు కొడుకులు ఉన్నారు. శ్రీకాంత్ మృతదేహానికి కుటుంబసభ్యులు కొండగట్టులో అంత్యక్రియలు నిర్వహించారు.


## ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




**సుదర్శన్** 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00AM
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 8.00am | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am
సుష్మ 70 - వనస్థలిపురం 8.00am | భుజంగ 70 - జీడిమెట్ల 8.00am

VAISHNAVI ARTS 8801447725

## ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




**సంధ్య** 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

NTR CINEMAS 9030161717

## ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
పివిఆర్ - ఎఫ్ప్లెక్స్ ఫ్లిమ్స్ ... ప్రసాద్ - మాదాపూర్
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జివిఎం - మలిక్‌గూడ
పివిఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఐనెక్స్ సత్య - కవాడిగూడ
పివిఆర్ గలేరియా - పంజాగుట్ట | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్

TIGER HILLS PRODUCATION 9989522999

## మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం




**సంధ్య** 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

BHUVANESHWARI PICTURES

## విజయవంతమైన 2వ వారం




**దేవి** 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

ఈశ్వర్ - అత్తాపూర్ 2.00,9.00 | శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30

## ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల




కళారత్న మూవీస్ 7815971127/ 9848029739

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కోటపల్లి, మార్చి 17: మండలంలో పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో తిరుపతిరెడ్డి తెలిపారు. మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌తోపాటు పారుపెల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదోతరగతి పరీక్షకేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మోడల్‌స్కూల్ పరీక్షకేంద్రంలో మొత్తం 205 మంది, పారుపెల్లి పరీక్ష కేంద్రంలో 94మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. పరీక్షలచీఫ్ సూపరింటెండెంట్‌లుగా గోపాల్‌రావు, విజయలక్ష్మి, డిపార్టుమెంటల్ అధికారులుగాశ్రీధర్‌రెడ్డి,బానయ్య వ్యవహరిస్తారని వివరించారు. మోడల్‌స్కూల్‌కేంద్రంలో 12 మంది, పారుపల్లి కేంద్రంలో ఏడుగురు ఇన్విజిలేటర్లు విధులు నిర్వహిస్తారు.

**దండేపల్లి:** పదోతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు పూర్తిచేసినట్లుమండల విద్యాధికారి కాసుల రవీందర్ తెలిపారు. దండేపల్లి ప్రభుత్వ ఉన్నతపాఠశాల, లింగాపూర్‌ప్రభుత్వఆదర్శపాఠశాలలో వార్షికపరీక్షలకుఏర్పాట్లు చేశామన్నారు.

SUPER HIT నేడే చూడండి


శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.30
తార్నాక 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఆర్తి 70ఎంఎం - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR ఎస్2 నోవ - మల్లాపూర్ 4.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 6.00,9.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,10.30
NAVODAYA PICTURES 9505093322, 9848028739

నేడే చూడండి
SAI RAM SHANKAR'S BEST MUSICAL COMEDY AND FAMILY ENTERTAINER


సప్తగిరి 70ఎంఎం – ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
PVR ఎస్2 నోవ - మల్లాపూర్ 1.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.25am
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50am
మిరజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm
సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.30am
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50am
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.45pm
SRI VIJAYA FILMS

విజయవంతమైన 2వ వారం

సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
తార్నాక 70 ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15
ఏషియన్ స్వప్న - కాటేదాన్ 11.15,6.00
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 6.15,9.45
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.15
GLOBAL CINEMAS LLP

# అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు

- వందలాది ఎకరాలు అన్యాక్రాంతం
- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని ప్రజల వినతి

చెన్నూరు, మార్చి 17: చెన్నూరు పట్టణంలోని అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అంతా మున్సిపాలిటీ అధికారుల కనుసన్నల్లోనే కట్టడాలు కొనసాగుతున్నాయి. అధికారుల అండదండలతోనే ఇది సాగుతుండగా అసైన్డ్ భూములు ప్లాట్లుగా మారుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకుండా పోయింది. నిబంధనలు తుంగలో తొక్కడంతో పాటు లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. పట్టణంలోని గెర్రె కాలనీతో పాటు జాతీయరహదారి 63 పక్కన, కత్తెరసాల రోడ్డులో 160, 188, 158 సర్వే నంబర్లలోని వందలాది ఎకరాల భూములు ఉన్నాయి. గెర్రె కాలనీలోని ప్రభుత్వ భూమిని గతంలో నిరుపేదలకు నివాస స్థలాలకు ఇచ్చారు. ఇక్కడ పేదలు ఇంటి నిర్మాణాలు చేపట్టడంతో ఈ ప్రాంత భూములకు డిమాండ్ పెరిగింది. పట్టా భూముల కంటే అసైన్డ్ భూములకు తక్కువ ధర ఉండడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో వాటిని కొనుగోలు చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. అసైన్డ్ భూముల్లో ఇంటి నిర్మాణానికి నిబంధనల ప్రకారం అనుమతి లభించదు. కాగా మున్సిపల్ అధికారులు లక్షల రూపాయలు దండుకుని ఇంటి నంబర్ ఇస్తున్నారు. దీంతో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.



**చర్యలు తీసుకుంటాం..**

మున్సిపాలిటీ పరిధిలోని అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటాం. ఇంటి నంబర్ల విషయం నా దృష్టికి రాలేదు. నిబంధనలు పాటించకుండా ఎవరు నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవు.

- గంగాధర్, మున్సిపల్ కమిషనర్

**- జాతీయ రహదారి పక్కన..**

గెర్రె కాలనీ, జాతీయ రహదారి పక్కన వందలాది ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. ఈ ప్రాంత భూములకు డిమాండ్ ఉండడంతో రియల్టర్ల కన్నుపడింది. కొందరు ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమ్మకానికి తెర లేపారు. అసైన్డ్ భూములకు తక్కువ ధర ఉండడంతో చెన్నూరుతో పాటు కోటపల్లి,వేమనపల్లి మండలాలకు చెందిన వందలాది మంది కొనుగోలు చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు.నిర్మాణ దారులు ముందుగా మున్సిపాలిటీ నుంచి ఇంటి నంబరు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ఇంటి నంబరు పొందడానికి లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. మరికొందరైతే నిర్మాణాలు చేపట్టకపోయినా అసైన్డ్ భూముల్లో ఇంటి నంబర్లు పొందడం గమనార్హం.


గెర్రె కాలనీలోని అసైన్డ్ భూమిలో వెలిసిన అక్రమ కట్టడాలు

**- ఇంటి నంబర్లతో రిజిస్ట్రేషన్లు..**

అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తున్న పలువురు మున్సిపాలిటీ నుంచి ఇంటి నంబర్లు పొంది నిర్మాణాలు చేపట్టారు. ఇంటి పన్నులు చెల్లించిన రశీదుతో పాటు అసైన్డ్‌మెంట్ ధ్రువీకరణ పత్రాల ద్వారా ఏకంగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రియల్టర్లు స్థానికంగా ఉన్న బూములను కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారుల్లో ఉలుకు పలుకు లేకపోవడం, పై స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో భూ వ్యాపారుల దందా నిరాటంకంగా కొనసాగుతోంది.

# ముగిసిన క్రికెట్ పోటీలు

కాసిపేట, మార్చి 17: కాసిపేటలో నెల రోజులుగా కొనసాగుతున్న కాసిపేట మండల క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్‌లో రాయల్ చాలెంజర్, స్మార్ట్‌కూల్ జట్లు తలపడ్డాయి. ఇందులో స్మార్ట్‌కూల్ జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ. 50 వేల నగదు, కప్ అందజేశారు. రన్నర్ జట్టుకు రూ. 30 వేల నగదు, కప్‌ను నిర్వాహకులు అందించారు. బహుమతి ప్రధానోత్సవానికి అతిథిగా హాజరైన వ్యాపారవేత్త అప్పాల శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం నిర్వహకులు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమం లో వైస్ ఎంపీపీ విక్రమర్‌రావు, నాయకులు చంద్రమౌళి, ఊటూరి సాయి, రమేశ్, శేఖర్‌రావు, రాపర్తి శ్రీనివాస్, జాడి రాంచందర్, నస్పూరి నర్సింగం, సిద్ధం తిరుపతి, తిరుపతి యాదవ్, శంకర్, రాజు, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.


విజేత జట్టుకు కప్ అందజేస్తున్న నిర్వాహకులు

## మార్కెట్ గోదాంలో నిల్వ ఉంచిన ధాన్యం చోరీ

భీమారం, మార్చి 17: మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో గల మార్కెట్ గోదాం లో నిల్వ ఉంచిన వరిధాన్యాన్ని శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు షెట్టర్ తాళాలు పగులుగొట్టి ఎత్తుకెళ్లినట్లు స్థానిక మిల్లర్ రమేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శనివారం రాత్రి గోదాం వద్ద లైట్లు కనబడడంతో స్థానికులు గమనించి అక్కడికి వెళ్లడంతో గమనించిన దుండగులు పారిపోయినట్లు తెలిపారు. ఈవిషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. గోదాం వద్ద వాచ్‌మన్ లేకపోవడంతో పాటు నిర్మానుష్యమైన ప్రదేశంలో గోదాం ఉండడంతో దుండగులు లోపలికి చొరబడి రూ. 98 వేల విలువ గల వరిధాన్యాన్ని ఎత్తుకెళ్లినట్లు మిల్లర్ రమేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్యాయత్నం

బెల్లంపల్లి, మార్చి 17: కుటుంబ కలహాలతో బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆదివారం కుమార్ అనే ఆటోడ్రైవర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహించే మహిళ భర్త కుమార్ ఆటో నడుపుతున్నాడు. కొన్ని రోజులుగా కుటుంబ కలహాలు చోటు చేసుకున్నాయి. దీంతో కుమార్ పోలీస్‌స్టేషన్ ఎదుట పురుగుల మందు తాగాడు. పోలీసులు బెల్లంపల్లిప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించారు. కాగా ఈ విషయంపై వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్యను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

## జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య

బెల్లంపల్లి, మార్చి 17: పట్టణంలోని టేకుల బస్తీకి చెందిన కొత్తూరు సుమలత (38) అనే మహిళ పెళ్లికావడం మనస్తాపం చెంది జీవితంపై విరక్తితో ఆదివారం రైలు కింద పడి ఆత్మహత్యచేసుకున్నట్లు బెల్లంపల్లి జీఆర్‌పీ పోలీసులు తెలిపారు. తన తోటి అమ్మాయిలకు వివాహాలు అవుతున్నాయని, తనకు కాకపోవడంతో మనస్తాపం చెంది గంగారాంనగర్ సమీపంలోని రైలు పట్టాలపై రైలు కింద పడి ఆత్మహత్యచేసుకున్నదని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

వాంకిడి, మార్చి 17: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సాగర్ అన్నారు. వాంకిడి మండలం పిప్పర్‌గొంది గ్రామానికి చెందిన చంద్రకాంత్ సైబర్ నేరానికి మోసపోయినందున ఆదివారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. చంద్రకాంత్ ఈనెల 5న తక్కువ ధరకు కారు అమ్మబడును అనే ప్రకటనను ఫేస్‌బుక్‌లో చూసి లైక్ కొట్టాడు. దీంతో 8579861593 నెంబర్ నుంచి రామ అగర్వాల్ ఆర్మీ ఆఫీసర్ అనే పేరుతో ఫోన్ చేసి మీకు కారు కావాలా? అన్ని చెప్పి కేవలం రూ.1,35,000 బేరం కుదుర్చుకున్నాడు. అదే రోజు సాయంత్రం 4గంటలకు మళ్లీ ఫోన్ చేసి ట్రాన్స్‌పోర్టు చార్జీ అని రూ.3వేలు పంపండి అని చెప్పడంతో ఆయన ఇచ్చిన గూగుల్‌పే 8961552021నంబరుకు నగదు చెల్లించాడు. ఈ నెల 6న మళ్లీ ఫోన్ చేసి కంటైనర్ కోసం రూ.5వేలు, ఆపై రూ.11వేలు, రూ.11,900, డాక్యూమెంట్ చార్జీ అని రూ.21,500, రూ.36,999, రూ.58వేలు, రూ.19,500, రూ.18,500, రూ.2వేలు, రూ.58 వేలు మొత్తం ఖాతాలో రూ.1,43,498 జమ చేశాడు. మరలా రూ.61వేలు పంపమనగా డబ్బులు లేవు అని చెప్పడంతో అతని ఫోన్ కట్ చేశాడు. బాధితుడు మోస పోయినట్లు గ్రహించి ఫిర్యాదు చేయడంతో సైబర్ క్రైం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నేడు లక్ష్మీదేవి బోనాలు

భీమారం, మార్చి 17 : మండల కేంద్రంలోని ముదిరాజ్ కాలనీలో కొలువైన లక్ష్మీదేవి బోనాలు సోమవారం నిర్వహించనున్నారు. భీమారం నుంచి పాదయాత్రగా ఆదివారం చెన్నూరులోని ఉత్తర వాహిని గోదావరికి బయలుదేరిన ముదిరాజ్‌లు పుణ్యస్నానాలు ఆచరించారు. గోదావరి నీటిని తెచ్చి ఆలయాన్ని గోదావరి జలాలలతో శుభ్రం చేశారు.

## అనారోగ్యంతో విద్యార్థిని మృతి

ఏసీసీ, మార్చి 17: మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వహీదా (18) అనే విద్యార్థిని అనారోగ్యంతో మృతిచెందింది. ఈ నెల 12న కళాశాలలో పరీక్షలకు సిద్ధమవుతుండగా తలనొప్పిగా ఉందని అధ్యాపకులకు తెలుపడంతో వారు విద్యార్థిని తండ్రికి సమాచారం అందించారు. తల్లిండ్రులు ఆమెను ఇంటికి తీసుకువెళ్లారు. రాత్రి మరింత ఆరోగ్యం క్షీణించడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం బుధవారం హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం విద్యార్థిని మృతిచెందింది. ఈవిషయంపై ప్రిన్సిపాల్ ధమయంతిని వివరణ కోరగా ఈ నెల 12న తలనొప్పిగా ఉందని తెలపడంతో ఆమె తండ్రికి సమాచారం అందించామన్నారు. మరుసటి రోజు ఆస్పత్రి వద్దకు వెళ్లి ఉన్నతాధికారులకు సమాచారం కూడా అందించినట్లు తెలిపారు. విద్యార్థిని పట్ల తమ నిర్లక్ష్యం ఏమీ లేదని వివరణ ఇచ్చారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

ఏసీసీ, మార్చి 17: విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలని ఎంఈవో జాడి పోచయ్య అన్నారు. ఆదివారం హ్యాపీస్కాలర్ పాఠశాల 22వ వార్షికోత్సవ వేడుకలను పట్టణంలోని ఓ ప్రైవేటు హాలులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాల కరెస్పాండెంట్ విక్రమ్‌రావు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా విద్యార్థుల భవిష్యత్తుకు పాటుపడుతున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు, ట్రెజరర్ శరత్‌కుమార్, ఉస్మాన్‌పాషా, తిరుపతిరెడ్డి, గౌతం పాల్గొన్నారు.

# బస్సులు లేక గ్రామస్థుల అవస్థలు

- అందని ద్రాక్షలా మహాలక్ష్మి పథకం
- అధికారులు చర్యలు తీసుకోవాలని వినతి


మండలంలోని గ్రామాలకు వెళ్లే రహదారి

మందమర్రిరూరల్, మార్చి 17: మండలంలోని పలు గ్రామాలకు బస్సులు లేక పోవడంతో మహిళలు అవస్థలు పడుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణానికి కల్పించిన మహాలక్ష్మి పథకం అందని ద్రాక్షలా మారింది. మంచిర్యాల నుంచి ఆవడం, భీమారం బస్సు ప్రస్తుతం రోజు ఉదయం, సాయంత్రం మాత్రమే రాకపోకలు సాగిస్తోంది. అది కేవలం విద్యార్థులు పాఠశాలలకు వెళ్లి, తిరిగి ఇళ్లకు చేరే సమయాల్లో మాత్రమే అధికారులు బస్సు సౌకర్యం కల్పించారు. గతంలో మంచిర్యాల, మందమర్రి, పాల చెట్టు వయా చిర్రకుంట, ఆదిల్‌పేట, మామిడిగట్టు, చిత్తాపూర్ వరకు ఆర్టీసీ బస్సులు నడిచేవి. కానీ అధికారులు బస్సులను రద్దు చేశారు. దీంతో గ్రామాల్లోని ప్రజలు ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాల్లోనే రాకపోకలు సాగిస్తున్నారు. మండలంలోని మామిడిగట్టు, పొన్నారం, వెంకటాపూర్ , ఆదిల్‌పేట, చిర్రకుంట, సారంగపల్లి, శంకర్‌పల్లి గ్రామాల నుంచి నిత్యం మంచిర్యాలకు వివిధ పనుల కోసం రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి అన్ని గ్రామాలను కలుపుతూ ఆర్టీసీ బస్సులు వేసేందుకు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

# ఎన్నికల నియమావళిని పాటించాలి: డీఎస్పీ

సిర్పూర్(టి), మార్చి 17: పార్లమెంట్ ఎన్నికల నియమావళిని పాటించాలని డీఎస్పీ కరుణాకర్ అన్నారు. ఆదివారం మండల సరిహద్దులోని జక్కాపూర్, వెంకట్రావు పేట ప్రాంతాల్లో ఎన్నికల చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.50వేల కంటే ఎక్కువ డబ్బులు ఉంటే వాటి ధ్రువపత్రాలు తప్పని సరిగా ఉండాలన్నారు. లేని పక్షంలో నగదును సీజ్ చేస్తామన్నారు. ఎన్నికల చెక్ పోస్టు 24గంటలు పని చేస్తుందన్నారు. మొదటి రోజు బెజ్జూరు నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న ఐచర్ వ్యాన్‌ను తనిఖీచేయగా సలీం అహ్మద్ వద్ద రూ.2.5 లక్షలు, మరో వ్యక్తికి చెందిన రూ.2.58 లక్షలు మొత్తం రూ.5,08,000 నగదును పట్టుకున్నారు. ఎన్నికల నిబంధనల మేరకు నగదును సీజ్ చేశారు. కార్యక్రమంలో సీఐ సాదిక్ పాషా, ఎస్సై దీకొండ రమేష్, సిబ్బంది ఉన్నారు.


సిర్పూర్(టి)లో పట్టుకున్న నగదుతో పోలీసులు

## అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం


వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్ బాబు

కాగజ్‌నగర్, మార్చి 17: కాగజ్‌నగర్ అయ్యప్ప స్వామి ఆలయ 22వ వార్షికోత్సం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీగణపతి, నవగ్రహ హోమ కార్యక్రమాలు, ఏకదశ రుద్రాభిషేకం, మహాపూర్ణహుతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీష్‌బాబు, భక్తులు పాల్గొన్నారు.

**సాయిరాం ట్రస్టు ఆధ్వర్యంలో సన్మానం..**

సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబును సాయిరాం స్వస్థ్య ట్రస్టు సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. అలాగే పట్టణ వ్యాపారి చిలువేరు సత్యనారాయణను కూడా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయిరాం స్వస్థ్య ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా ప్రజలకు వైద్యసేవలు అందించటం గొప్పవిషయమన్నారు. కార్యక్రమంలో కేంద్రం సభ్యులు కళ్యాణ్ చక్రవరి, వేణు, కళ్యాణ్, రఘువీర్ సింగ్, మల్లేశం, అశోక్, భాస్కర్, శివ, శ్రీలత పాల్గొన్నారు.

## విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలి

లింగాపూర్, మార్చి 17: విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలని మండల విద్యాధికారి కుడ్మెత సుధాకర్ అన్నారు. నేటినుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నందున విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కొంత సమయం ముందే వెళితే మనసులో దడ అనేది ఉండదన్నారు. మంచిమార్కులతో పాస్‌అయి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.

## మాస్ కాపీయింగ్‌కు సహకరిస్తే కఠిన చర్యలు

జైనూరు, మార్చి 17: పదవతరగతి పరీక్షలో విద్యార్థులకు మాస్ కాపీయింగ్‌కు సహకరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ సందీప్‌కుమార్ హెచ్చరించారు. పరీక్షకేంద్రాలవద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. మాస్ కాపీయింగ్ ప్రోత్సహించిన ట్లయితే అలాంటివారిపై కఠినచర్యలు తప్పవన్నారు. పరీక్ష కేంద్రాల్లో డీవోలు, సీఎస్‌లు గట్టి నిఘా ఉంచాలని వారు కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్

● కసరత్తు చేస్తున్న ప్రభుత్వం ● వివరాల సేకరణలో విద్యాశాఖ ● పాఠశాలలకు తప్పనున్న కరెంట్ బిల్లుల భారం

వాంకిడి, మార్చి 17: ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వం ఏటా నిధులు మంజూరు చేస్తున్నప్పటికి అవి సరిపోకపోవడంతో విద్యుత్‌బిల్లులు చెల్లించడం ప్రధానోపాధ్యాయులకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 200యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించుకుంటున్న ఇళ్లకు గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్‌బిల్లులు జారీ చేస్తున్నట్లుగా విద్యా సంస్థలకు కూడా ఉచిత విద్యుత్‌సరఫరా చేయాలని భావిస్తోంది. ఇప్పటికే పలు ప్రభుత్వ పాఠ శాలల్లో ఫిబ్రవరి నెలలో విద్యుత్ వినియోగం, పాత బకాయిల వివరాల సేకరణలో విద్యాశాఖ నిమగ్నమైంది. ప్రభుత్వపాఠశాలల్లో ఉచిత విద్యుత్ అమల్లోకి వస్తే ఆయాపాఠశాలలకు బిల్లుల భారం తప్పనుంది.

**స్కూల్ గ్రాంట్ సగం విద్యుత్ బిల్లులకే..**


బడి నిర్వహణకు మంజూరు చేసే నిధుల్లోంచి విద్యుత్‌బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. ప్రతిఏడాది స్కూళ్లకు ప్రత్యేకగ్రాంట్లు మంజూరవుతాయి. విద్యార్థుల నమోదుస్లాబ్ ఆధారంగా కాంపోజీటివ్ స్కూల్‌గ్రాంట్ కేటాయించారు. 30మందిలోపు విద్యార్థులుంటే రూ.10వేలు, 100మందిలోపు ఉంటే రూ.25వేలు, 250మందిలోపు ఉంటే రూ.50వేలు, వెయ్యి మందిలోపు ఉంటే రూ.75వేలు, 1000 మందికి పైగా రూ.లక్ష నిధులు మంజూరు చేస్తారు. ఈ గ్రాంటు సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే విడుదల చేస్తారు. ఇందులో నగం వరకు విద్యుత్ బిల్లులకు చెల్లిస్తుండగా మిగతావి మరుగుదొడ్ల క్లీనింగ్, తాగునీరు, చిన్న పాటి మరమ్మతులు, స్టేషనరీ, ప్రయోగసామగ్రి, చాక్‌పీసులు, జెండా పండుగలు ఇతరత్రా అవసరాలకు వినియోగిస్తున్నారు. వచ్చే గ్రాంట్‌లో సగం మాత్రమే విద్యుత్ బిల్లులు చెల్లిస్తుండడంతో వేలాదిరూపాయలు విద్యుత్‌బిల్లులు పాఠశాలలకు సకాలంలో రాకపోవడంతో ప్రధానోపాధ్యాయులు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

**బడుల్లో విద్యుత్ వినియోగం ఇలా..**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతితరగతి గదిలో ఫ్యాన్ ఉంటుంది. ఇటీవల కొన్నిచోట్ల డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేశారు. వేసవిలో విద్యుత్ వినియోగం అధికంగా ఉండడంతో బిల్లులు తడిసి మోపెడు అవుతున్నాయి. విద్యుత్‌శాఖ విద్యాసంస్థలను కేటగిరీ-7కింద పరిగణలోకి తీసుకుని యూనిట్‌కు రూ.8.30 చార్జీలు వేస్తున్నారు. ఈ లెక్కన ఒక్కో పాఠశాలలకు విద్యుత్ వినియోగాన్ని బట్టి రూ.250 నుంచి రూ.5వేలకుపైన విద్యుత్‌బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది.


వాంకిడిలోని ప్రభుత్వ పాఠశాల

**● ఉచిత విద్యుత్ సరఫరా చేస్తే మంచిదే..**
**ఉప్రె వినేష్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు**



ప్రభుత్వపాఠశాలల్లో ఉచిత విద్యుత్‌సరఫరా చేయడం మంచినిర్ణయం. పాఠశాలల్లో డిజిటల్ బోర్డుల నిర్వహణతోపాటు అనేకఅవసరాలకు విద్యుత్ అవసరం ఉటుంది. వచ్చిన గ్రాంట్లు మౌలిక అవసరాలకే సరిపోవడం లేదు. విద్యుత్‌బిల్లులు భారంగా మారాయి. ఈ నేపథ్యంలో పాఠశాలలకు ఉచితవిద్యుత్‌సరఫరా అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయం.



## క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం

బెల్లంపల్లి, మార్చి 17: తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నంబరు 2 గ్రౌండ్‌లో మంచిర్యాల జిల్లా స్థాయి సీనియర్ క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్, సీనియర్ కోచ్ జాడి శేఖర్, కోచ్ గౌతమ్, సీనియర్ క్రీడాకారులు వర్మ, మోక్షానందం తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ | 6:28
సోమవారం
సహర్ | 4:59
మంగళవారం

## అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 17: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను ఆదుకోవాలని కమ్యూనిస్టు పార్టీల నాయకులు కామిశ్ల జయరాజ్, సంకె రవి, రంజిత్ అన్నారు. ఆదివారం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న 10 మంది ఉద్యోగులను తొలగించడం సరైంది కాదన్నారు. ఉద్యోగాల్లోకి తీసుకునే ముందు ఏజెన్సీ మారినా ఉద్యోగాలు ఉంటాయని చెప్పి ఇప్పుడు తొలగించడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని, లేకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు విజయ్‌కుమార్, గాయత్రి, సంతోష్, మానస, మధుకర్, అశ్విన్, రవీందర్, శంకర్, సంపత్, కళ పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఎమ్మెల్యే వివేక్



శ్రీధర్‌బాబుతో పాటు కార్యాలయానికి వెళ్తున్న వివేక్ వెంకటస్వామి

మందమర్రి టౌన్, మార్చి 17: చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంత్రి శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో నష్టపోతున్న రైతుల ఇబ్బందులు ఆయన వివరించారు. ఆయన వెంట రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఉన్నారు.

## విశ్వహిందూ పరిషత్ నగర కమిటీ

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 17: విశ్వహిందూ పరిషత్ నగర కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మంచిర్యాల నగర అధ్యక్షుడిగా బైరి విష్ణుదాస్ , కార్యదర్శులుగా సంజీవ్, శ్రీనివాస్, ప్రశాంత్, స్వామి, నాగార్జునను ఎన్నుకున్నారు.

## జిల్లా సాహితి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో సమ్మేళనం

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 17: జిల్లా సాహితి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. కవి, జ్యోతిష్య శాస్త్రజ్ఞుడు కొమ్మెర విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లానుంచి పద్య, వచన, గేయ కవిత్వం,కథా సాహిత్యం లాంటి ప్రక్రియల్లో నాణ్యమైన సాహిత్యాన్ని కవులు అందిస్తున్నారని చెప్పారు. ఇది సంతోషకరమని అభినందించారు. కార్యక్రమంలో కవులు సుగుణాకర్, సంతోష్, శ్రీలక్ష్మి, సుజాత, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్**

బెల్లంపల్లి, మార్చి 17: కార్యకర్తలు బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో ఆదివారం నియోజకవర్గ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం మొత్తం నరేంద్రమోడీప్రధాని కావాలని కోరుకుంటుందన్నారు. దేశాన్ని ప్రధాని మోడీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్‌లో బీజేపీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, బీజేపీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమురాజలు శ్రీదేవి, నాయకులు మల్లారెడ్డి, అన్నపూర్ణ, సుదర్శన్‌గౌడ్, కేశవరెడ్డి, రాజులాల్‌యాదవ్, అనిత, రజిని, గోవర్ధన్, రమేశ్, రామన్నయాదవ్, సంపత్‌కుమార్, సత్యనారాయణ, ప్రదీప్, కళ్యాణి, కమల, సంగీత, మహీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



నినాదాలు చేస్తున్న నాయకులు

మందమర్రి టౌన్, మార్చి 17: చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం యాదవ్ అన్నారు. స్థానికంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాత బస్టాండ్‌లో ఎన్నో ఏళ్లుగా వర్షపు నీరు నివాసాల్లోకి వచ్చి ఇబ్బందులు పడే వారని చెప్పారు. ప్రజల కష్టాలను గమనించి మూడు రోజుల క్రితం 2 కోట్ల 21 లక్షల నిధులతో ఎమ్మెల్యే డ్రైనేజీ పనులను ప్రారంభిచారని చెప్పారు. దీంతో వర్షం నీరు సాఫీగా వెళుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వార్డు ప్రజలతో కలిసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో పెద్ది రాజన్న, సెగ్గెం రవికుమార్, సలేంద్ర శ్రీనివాస్, అజయ్, మేకల శంకర్, రాజయ్య పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో పేదల బతుకు భారం

**- సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్**

బెల్లంపల్లి, మార్చి 17: బీజేపీ పదేళ్ల పాలనలో పేదల బతుకు మరింత భారంగా మారిందని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. బెల్లంపల్లిలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ జాతీయత దేశ భక్తి పేరుతో అధికారంలోకి వచ్చిందని, ప్రజలకుఅనేక హామీలు ఇచ్చి నెరవేర్చడంలో విఫలమైందని చెప్పారు. ప్రతీ కుటుంబానికి రూ. 15 లక్షలు ఇస్తామని, రైతు ఆదాయంరెట్టింపు చేస్తామని, ధరలను నియంత్రిస్తామని చెప్పినా ఆచరణలో పెట్టలేదని మండిపడ్డారు. పెట్రోలు, డీజిల్ వంట గ్యాస్‌ధరలను పెంచి సామాన్యుల బతుకును భారం చేసిందని చెప్పారు. ప్రధాని మోదీ కార్పొరేట్ సంస్థలకే ప్రతినిధిగా పనిచేస్తున్నారని చెప్పారు. పదేళ్ల బీజేపీ పాలనలో పేదల పరిస్థితి దిగజారిందన్నారు. బీజేపీ విధానాలను నిరసిస్తూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తిరుపతి, రాజు, మనోహర్, చరణ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి నెన్నెలలో యాగ మహోత్సవం

నెన్నెల, మార్చి 17: మండల కేంద్రంలోని గంగాధర ఆలయంలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు యాగ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పురాతన ఆలయాన్ని భక్తుల వితరణతో సర్వాంగ సుందరంగా పున ర్నిర్మాణం చేపట్టారు. అందులో నెల 18 నుంచి 20 వరకు శివ పంచాయతన నవగ్రహ శిఖర, యంత్రమూర్తి స్థిర ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శృంగేరి శివగంగా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పురుషోత్తమ భారతీ మహాస్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో, చెన్నూరు వాస్తవ్యులు బ్రహ్మశ్రీ గట్టు నరహరిశర్మ అవధాని ఆధ్వర్యంలో మూడు రోజుల పూజా క్రతువు నిర్వహిస్తారని చెప్పారు. 18న గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాశనము, యజ్ఞశాల ప్రవేశము, అఖండ దీపారాధన, జలాధివాసము, 19న నిత్యపూజాభిషేకార్చన, గణపతి హోమము, 20న శివపంచయాతన నవగ్రహ, ఆలయ ధ్వజ శిఖర యంత్రమూర్తి ప్రతిష్ఠాపన, మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేకం, ఉమామహేశ్వరుల శాంతి కల్యాణోత్సవం ఉంటుందని తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాల వితరన ఉంటుందని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



పరీక్షా కేంద్రంలో హాల్ టికెట్ నంబర్లు వేస్తున్న సిబ్బంది



# విజయీభవ

**భావి జీవితాన్ని మలుపు తిప్పే తరుణం ఆసన్నమైంది. భారీ లక్ష్య సాధనలో తొలి అడుగు పడనుంది. తమ ఆశలు, తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చే క్రమంలో ఇన్నాళ్లు రాత్రింబవళ్లు పుస్తకాలే నేస్తాలైన నేపథ్యంలో కోటి ఆశలతో పదో తరగతి విద్యార్థులు తుది పరీక్షలకు సిద్ధమయ్యారు.**

- నేటి నుంచి పదో తరగతి పరీక్షలు
- జిల్లా వ్యాప్తంగా 9,298 మంది విద్యార్థులు
- 52 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- ఎలాంటి ఉపకరణాలు తీసుకురావొద్దు
- కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు
- జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశాలు

ఏసీసీ, మార్చి 17: జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పదో తరగతి వార్షిక పరీక్షలకు 5 నిమిషాల 'గ్రేస్ టైం' ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రేస్ టైం ఇచ్చిన అధికారులు టెన్త్ పరీక్షల్లోనూ ఇవ్వాలని నిర్ణయించారు. అంటే పరీక్ష ప్రారంభ సమయం దాటిన తర్వాత 5 నిమిషాల వరకు విద్యార్థులను అనుమతించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 52 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలల్లో 36 పరీక్ష కేంద్రాల్లో, ప్రైవేటు పాఠశాలల్లో 16 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెగ్యులర్ విద్యార్థులతో పాటు బ్యాక్‌లాగ్ విద్యార్థుల కోసం కేవలం జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ఇప్పటికే హాల్ టికెట్‌లను సంబంధిత పాఠశాలల ద్వారా విద్యార్థులకు అందజేశారు. హాల్‌టికెట్లు అందని వారు ఆన్‌లైన్‌లో బోర్డ్ ఆఫ్ సెకంటరీ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని విద్యార్థులు నేరుగా పరీక్షలకు హాజరు కావచ్చు. జిల్లాలో 9,298 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వారిలో ప్రభుత్వ, లోకల్ బాడీ, ఎయిడెడ్, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు చెందిన వారు 6,035 మంది కాగా , ప్రైవేటు పాఠశాలలకు చెందిన వారు 3,263 మంది ఉన్నారు. బ్యాక్‌లాగ్ పరీక్షలు రాసే విద్యా ర్థులు 339 మంది ఉన్నారు. మొత్తం 9,637 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. సోమవారం నుంచి ఏప్రిల్ 2 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులను పరీక్ష కేంద్రం లోకి అనుమతిస్తారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకు నే విధంగా పరీక్షల ప్రారంభానికి ముందు, పరీక్ష పూర్తయిన అనంతరం పరీక్ష కేంద్రాలను కలుపుతూ రూట్ మ్యాప్ రూపొందించి అధికారులు ప్రత్యేక బస్సులను నడిపించనున్నారు.

**● అందుబాటులో వైద్య సిబ్బంది..**

పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీటి వసతి, వైద్య ఆరోగ్య శాఖ ఆ ధ్వర్యంలో మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. పరీక్ష కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పోలీసుల ఆధ్వర్యంలో భద్రత ఏర్పాటు చేయ ను న్నారు. విద్యార్థులు పరీక్షకేంద్రంలోకి బ్లూ, బ్లాక్ బాల్ పెన్, హాల్‌టికెట్, స్కేల్, మ్యాథమ్యా టిక్స్ పరీక్ష రోజు కంపాక్స్‌బాక్స్ తీసుకువెళ్లేందుకు అనుమతిస్తారు. చేతి గడియారాలు, సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరా లు అనుమతించరు. హాల్‌టికెట్లలో ఏమైనా తప్పులుంటే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవచ్చు. అలాగే పరీక్ష విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ 7032463114, 9440688034లో సహాయం పొందవచ్చు.

**● 500 మంది ఇన్విజిలేటర్లు..**

పరీక్షల పర్యవేక్షణకు 500 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరిండెంటెంట్, ఒక డిపార్టుమెంటల్ ఆఫీసర్ వంతెన 52 మంది చీఫ్ సూపరింటెం డెంట్‌లు, 52 మంది డిపార్టుమెంటల్ ఆఫీసర్లను నియమించారు. సమీప పోలీస్‌స్టేషన్‌లలో ప్రశ్న పత్రాలను భద్రపరిచేందుకు కస్టోడియన్‌లను నియమించారు. ప్రతీ పరీక్ష కేంద్రానికి ఒక సిట్టింగ్ స్క్వాడ్, జిల్లాలో మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఎంఈవో, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి , డిస్ట్రిక్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి సభ్యులుగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. కాగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ ఇంటర్నెట్ సెంటర్లను మూసిఉంచాలని ఆదేశాలు జారీ చేశారు.

**పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు**

**- యాదయ్య, డీఈవో**



పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలలు, విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు లేకుండా పూర్త చేశాం. అత్యవసర సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాం. మాస్ కాపీయింగ్‌కు తావు లేకుం డా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలి.

## రాజకీయ పార్టీలు సహకరించాలి

**- ప్రకటనలకు అనుమతి తప్పనిసరి**
**- జిల్లా ఎన్నికల అధికారి సంతోష్**



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 17: జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు గుర్తింపు పొందిన రాకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం రామగుండం సీపీ శ్రీనివాసులు, అదనపు కలెక్టర్లు రాహుల్, మోతిలాల్, ప్రత్యేక ఉప పాలన అధికారి చంద్రకళ, ఆర్డీవో రాములు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల్లో 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లాలో సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఏప్రిల్ 18న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని తెలిపారు. 29 వరకు నామినేషన్‌లు దాఖలు చేసేందుకు ఏప్రిల్ 25వ తేదీ ఆఖరి రోజు అని, 26న నామినేషన్‌ల పరిశీలన, 29న నామినేషన్‌ల ఉపసంహరణ ఉంటుందని చెప్పారు. మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటాయన్నారు. జూన్ 6 వ తేదీ వరకు ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందన్నారు. నామినేషన్ స్వీకరించే సమయంలో సీసీ కెమెరాతో పాటు వీడియోచిత్రీ కరణ చేస్తామని తెలిపారు. అభ్యర్థులు నామినేషన్‌లను ఆన్‌లైన్ ద్వారా కూడా సమర్పించ వచ్చని, ప్రతిని సంబంధిత రిటర్నింగ్ అధికారి పనివేళల్లో అందజేయాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థి నామినేషన్ దాఖలుకు ముందుగానే ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాలని చెప్పారు. వివరాలను నామినేషన్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా సభలు, సమావేశాలకు వినియోగించే సామగ్రి ధరల ప్రకారం లెక్కించనున్నామని వివరించారు. పోలింగ్ రోజు ఓటర్లు ప్రభుత్వంతో జారీ చేయబడిన 12 రకాల గుర్తింపు కార్డుల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. దినపత్రికలు, టీవీ చానళ్లలో ప్రకటనలకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

**● పోలింగ్ శాతం పెంచేందుకుచర్యలు**

మంచిర్యాల కలెక్టరేట్: లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం నస్పూర్‌లోని కలెక్టరే ట్ కార్యాలయంలో రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్లు రాహుల్, మోతిలాల్, ప్రత్యేక ఉప పాలన అధికారి చంద్రకళ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రాములుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క లెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, ఇంటర్మీడి యట్ స్ట్రాంగ్ రూంలను చెన్నూరులోని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, బెల్లంపల్లిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,మంచిర్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రధాన స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ కేంద్రా లను హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేశామని వివరించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సమీకృ జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1950తో పాటు 08736-250501 నంబర్‌కు సమాచారం ఇచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 3,21,248 మంది పురుషులు, 3,26,353 మహిళ ఓటర్లు, 45 మంది ట్రాన్స్‌జెండర్లు, 631 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

**● కంట్రోల్ రూం తనిఖీ**

నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూంను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తనిఖీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలులో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టమైన భద్రత చేపట్టాలి

ఏసీసీ, మార్చి 17: లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రత చేపట్టాలని రామగుండం సీపీ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ఎన్నికల నియామవళికి కట్టుబడి ఉండాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తన నియామవళి, సిబ్బంది మోహరింపు, కేంద్ర బలగాలతో సమన్వయం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, భద్రత దళాల మోహరింపు, నామినేషన్ దాఖలు నుంచి పోలింగ్ రోజు వరకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. నేర చరిత్ర ఉన్న వారు, రౌడీషీటర్లు ఎన్నికల్లో ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వారి జాబితా సిద్ధం చేసుకునికౌన్సెలింగ్ నిర్వహించి బైండోవర్ చేయాలని తెలిపారు.. ఆయుధ లైసెన్స్‌లు ఉన్న వారి నుంచి ఆయుధాలను డిపాజిట్ చేయించాలని ఆదేశించారు. నగదు, మద్యం రవాణా కాకుండా వాహనాలను తనిఖీలు చేయాలన్నారు. సమావేశంలో ఏసీపీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏలను చెల్లించాలి

**- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య**

ఏసీసీ, మార్చి 17: ఎన్నికల కమిషన్ అనుమతితో పెండింగ్ డీఏలను చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక అనుమతి పొంది ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను ఏప్రిల్ 23న రిలీవ్ చేయాలని , ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్‌టీల వేతనాలు 1వ తేదీన చెల్లించాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్రపాణి, రాజవేణు, నర్సయ్య, లావణ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీపీపీ దేశంలోనే అగ్రగామి

**» కోల్‌ఇండియా అడిషనల్ సెక్రటరీ విష్మితతేజ్**



మొక్కలు నాటుతున్న కోల్‌ఇండియా అడిషనల్ సెక్రటరీ విష్మితతేజ్

జైపూర్, మార్చి 17: జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) దేశంలోనే అగ్రగామిగా వెలుగొందుతుందని కోల్‌ఇండియా అడిషనల్ సెక్రటరీ విష్మితతేజ్ అన్నారు. సింగరేణి సీఎండీ ఎన్ బలరాంతో కలిసి ఆదివారం ఎస్టీపీపీని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు ఆమెకు పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పవర్ ప్లాంట్‌లో జరుగు తున్న విద్యుత్ ఉత్పత్తిని పరిశీలించి ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభావిత గ్రామాల ప్రజలకు పర్యావరణ కాలుష్యం ప్రభావిత గ్రామాల్లోకి వెళ్లకుండా తీసుకుంటున్న జాగ్రత్తలను అధికారులు ఆమెకు వివరించారు. సింగరేణి సీఎండీ బలరాం మాట్లాడుతూ త్వరలో 800 మెగావాట్ల నూతన పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. అదే విధంగా రూ. 700 కోట్లతో ఎస్‌జీడీ ప్లాంటును నిర్మిస్తున్నామని, 2024లోపు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించామని ఆమెకు వివరించారు. అదే విధంగా గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని , మిథనాల్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దీని ద్వారా కార్బన్‌డైయాక్సైడ్‌ను మిథనాల్‌గా మార్చవచ్చని ఆమెకు వివరించారు. ఈడీ బసివిరెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్లాంట్ కోల్ రిక్వైర్‌మెంట్ 4.7 మిలియన్ టన్నులుగా ఉందని, ప్లాంట్ కాస్ట్ రూ. 8584 కోట్లు అని, ప్రతి సంవత్సరం సింగరేణి థర్మల్ ప్లాంట్ దేశంలోనే ఉత్పత్తిలో పదో స్థానంలో ఉంటుందని ఆమెకు వివరించారు. డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వీకే శ్రీనివాస్ బూడిద వినియోగంలో ఎస్టీపీపీ ప్లాంటు వంద శాతం సాధిస్తుందని చెప్పారు. ప్లాంటులో బొగ్గు రవాణా రైల్వే ద్వారా జరుగుతుందని, తద్వారా కాలుష్యాన్ని అరికడుతున్నామని వివరించారు. సోలార్ పవర్ ప్లాంట్‌ను గ్లాసివ్ మోడ్‌లో ఏర్పాటు చేశామని తద్వారా ఎక్కువ యూనిట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నామన్నారు. బూడిద వినియోగంలో కూడా ఏటా ఎస్టీపీపీ ఎన్నో అవార్డులు సాధిస్తుందని ఆమెకు వివరించారు. అనంతరం ఫ్లోటింగ్ సోలార్‌ను ఆమె సందర్శించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గెస్ట్‌హౌజ్‌లో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఎఫ్‌జీడీ పనులను పర్యవేక్షించారు. కార్యక్ర మంలో ఎస్టీపీపీ అధికారులు జేవన్ సింగ్, శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, పంతుల, సివిల్ ఏజీఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

**ఉచిత శిక్షణ-ఉపాధి**

★ SOLAR, 5G, DRONE, HARDWAREల తోపాటు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించబడును. సంప్ర: PMKK కోటక్ మహేంద్ర బ్యాంక్ ఎదురుగా, మంచిర్యాల. సెల్ : 70957 80999, 70959 06999, 70958 07999.
AJK-158794

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

**3+2 స్కీం కలదు**

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి **చందాదారులు** గా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్